


# కోరిక తీరింది!!

♦♦♦

* శ్రీమతి ఓగిరాల దుర్గామహాలక్ష్మి *

'నమస్తే'

'నమస్తే'

'మీరేనా సుధా...?'

'అవును'

'అయితే సువర్ణ మీకీ లెటర్ ఇమ్మన్నారండీ' అంటూ లెటర్ ఇచ్చింది కొత్తగా వచ్చిన అమ్మాయి. సుధ, ఆమెను లోపలకు రమ్మనమని ఆహ్వానించింది.

'ఆ! పర్వాలేదు సువర్ణగారు త్వరగా సమాధానం తీసుకురమ్మన్నారు'

అని చెప్పి వాచీ చూసుకుంది. సుధ లెటర్ చదివింది.

'సుధా!'

'నేను ఫ్రండ్స్‌తో 'ఊర్వశి'లో పిక్చరుకు వెళ్తున్నాను. నువ్వుకూడా వస్తేరా! తప్పక ఏ సంగతి తెలుపు!

'సువర్ణ'

'సరే నేరాలేను తనని వెళ్లమనండి' అని చెప్పడంతో ఆమె వెళ్ళిపోయింది. సువర్ణకు సినిమాలపిచ్చి ఎక్కువ. వచ్చిన ప్రతిసినిమా తను చూడటమే గాక సుధని కూడ రమ్మని బలవంతం చేస్తుంది. కాని సుధ మాత్రం ఎప్పుడో తప్ప వెళ్ళదు.

♦ ♦ ♦ ♦

పెళ్ళి పందిరంతా సన్నాయి, బ్యాండ్లు వాయిద్యాలతో, పురోహితుల మంత్రోచ్చరణాలతో, పెద్దల రాజకీయ, వేదాంత చర్చలతో యింకా పలురకాల చర్చలతో నిండియుంది. గ్రామఫోన్‌లో పాడే సినిమా పాటలతో కళకళలాడిపోతోంది. ఆ సందడికి దూరంగా ఒక ప్రక్కన కొంతమంది యువతులుకూర్చుని సింహద్వారం వంక చూడటంతో సరిపోతోంది కాలం. కాని వారికి కావాల్సిన వ్యక్తి రానే లేదు. అందరూఉత్సాహరహితులుగా నున్నారు. పెళ్లికూతురి కనులుకూడా మధ్యలో వారివైపు తిరిగి నిరాశ కన్పరచటం జరుగుతోంది. ఇదంతా పెళ్ళికొడుకు గమనించాడు.

ముహూర్తం వేళసమీపించింది. పెళ్ళికొడుకు లేచి మంగళ సూత్రధారణ కావించాడు. ఆ యువతి మరీ క్షణంనుం శ్రీమతిగా, రూపొందింది. ప్రజెంటేషన్స్ ఇవ్వటం మొదలెట్టారు. ట్రైన్ టైమ్ దాటిపోయింది. కనుక ఇక రమ రానట్లేనని ఎవరికి వారే అని అనుకున్నారు. మరి కొద్దిసేపట్లోనే పందిట్లో భోజనప్రయత్నాలు జరుగుతున్నాయి. పెళ్ళికూతురు తన మిత్రులతో ఒక గదిలో కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు.

'మాధురి ఎందుకని రాలేదు?' మాలతీ ప్రశ్న.

'ఏయ్, పరీక్షలేమన్నా వున్నాయేమో!' మాధవి అనుమానం.

'ఈమధ్య లెటర్ వ్రాసికూడా చాలా రోజులైంది' మృణాళ నిరాశ!

'ఈరోజో, రేపో రాలేకపోయినందుకు, కారణం తెల్పుతూ ఉత్తరం వ్రాస్తుందేమో'-సుజాత ఓదార్పు.

'ఏది ఏమైనా కాని మాధురి లేకుండా నేను శ్రీమతి నయ్యాను'

మనోరమ నిస్పృహ.

'ఏమిటో సరదా లేదు, అందరూ వచ్చినప్పుడన్నా కలుద్దామని'_మల్లిక అప్యాయతతో కూడిన విసుగు,

నీ వివాహానికే రానిది మాపాప బారసాలకు వస్తుందో 'రాదో' కొద్దిరోజుల్లో మాతృశ్రీ కాబోతున్న శ్రీమతిమాలిని ఆవేదన. ఇలా కబుర్లతో సాగుతుండగా వారికి కూడా భోజనాలకని ఆహ్వానం వచ్చింది. మనోరమ తన మిత్రులను చుట్టూ కూర్చోపెట్టుకుని తను భోజనానికి కూర్చుంది.

♦ ♦ ♦ ♦

కాలేజినుండి వచ్చిన మాధురికి తలుపుతీయగానే పసుపు అంటించిన కవరు, ఇన్‌లాండ్ కవర్ కన్పించాయి. అవి తీసుకుని చేతిలో వున్న పర్సు, పుస్తకాలు టేబుల్‌మీద పడేసి, వెడ్డింగ్ ఇన్విటేషన్ చూసింది అందులో_

'చి॥ సౌ॥ మనోరమను_చి॥ మహేష్‌కు ఇచ్చి.'

'ఆ అక్షరాలే చూస్తూ ఆలోచనాలో పడింది. తర్వాత పైన డేట్ చూసింది. ప్చ్...లాభంలేదు తనకి వెళ్ళడానికి వీలులేదు కనుక రాలేక పోయానని ఉత్తరం రాయాలనుకొని యిన్‌లాండ్ కవరు విప్పి చదువుకుంది_

'మధూరా!_చూసావుగా కార్డు, తెలిసిందిగా విషయం వివరాలు నమ్మ పైన_టైమ్ లేదు. మిత్రులందరు శలవులికి వచ్చేశారు. నీ రాక కొరకు ఎదురుచూస్తూ_

'నీరమ'

* * * *

'పెళ్ళివారు భోజనాల వద్దనుండి లేచారు. మిత్రులందరు తాంబూలాల సేవనా కార్యక్రమంలో వుండగా 'మన అష్టదిక్పాలకులలో ఒకడి మినహాయింపుతో సప్తఋషులమధ్య మన్య మంజీర మాటలకు అందరు నవ్వుకున్నారు. ఆ తర్వాత మనోరమ నాన్నగారు ఒక కవరు, గ్రీటింగ్స్ తెచ్చిచ్చారు. అవి మాధురివద్దనుండి వచ్చినది. కవరువిప్పి మనోరమ పైకి చదివింది.

'మనోరమా! నీవివాహానికి హాజరుకాలేనందుకు క్షంతవ్యురాలిని. నువ్వు తిరిగి అత్తవారింటినుండి వచ్చేనాటికి వస్తాను. మిత్రులందరిని అడిగానని, ఉండమని చెప్పు_

ఇట్లు
'నీ మాధురి'

అది చదివిన అందరు తృప్తిగా నవ్వుకొని తిరిగి తమ పనుల్లో లీనమయ్యారు మాధురివచ్చింది అన్నారు ఎవరో అప్పుడే మనోరమ బయటకు వచ్చింది, మాధురి వచ్చిందని తెల్సి కుమారి, కల్పన, లావణ్య, శారదా అంతా వచ్చారు. అందరూ డాబామీదకి వెళ్ళి కబుర్లు చెప్పుకుంటుండగా, బజారుకని వెళ్ళిన మహేష్ మధ్యలో తిరిగి వచ్చి వారికబుర్లు వినిపించి పైకి వెళ్ళకుండా మెట్లపై నిలబడి వారిమాటలు వినసాగాడు, మాటల మధ్యలో మాధురి అన్నది.


'హటాత్తుగా వెడ్డింగు ఇన్విటేషన్ చూచి స్టన్ అయ్యాను. అయినా ఇంత త్వరలో శ్రీమతి వయ్యావు, నీ కోరికా? పెద్దల నిర్ణయమా? ఇంక చదువు సాగిస్తావా? కాక బి. ఎ. చదువుతావా? ప్రశ్న మాలివేసింది. మనోరమ మిగిలిన మిత్రులు పి. యు. సి పరీక్షలు వ్రాశారు. మాధురి బి. ఎ. పరీక్షలు వ్రాసింది. మనోరమ చెప్తోంది. నాన్నగారి ఆరోగ్యం బాగా ఉండటం లేదు. ఆయన కళ్లెదుట నేను కల్యాణం బొట్టుతో, పెళ్లికూతురుగా తయారయితే చూడాలని ముచ్చట పడుతున్నారు. కట్నాల పిశాచాలు విమానంతో నృత్యంచేస్తుండగా, రెండువేలు మాత్రం ఆడపడుచుల లాంఛనాలు క్రింద తీసుకొన్నారన్న మాటేగాని కట్నం కాని పుచ్చుకోని ఆదర్శమూర్తులు దొరికినప్పుడు, చేతికందిన మృష్టాన్నమును నేలజారీ విడచే మూర్ఖురాలిని కాలేక పోయాను. వారు బి. ఎస్ సి చదువుచున్నారు. కనుక అది అయిన వెంటనే ఎక్కడో అక్కడ జాబ్ దొరకకపోదు, చదువుకోవాలని నాకున్న, వాన్నగ్గారు చదివించని పక్షంలో నాకు చదువుకోటానికి సహాయము చేస్తానని హృదయపూర్వకంగా అన్నారు. మరి మీ అభిప్రాయ మేమిటో చెప్పితే నడుచుకోవటానికి ప్రయత్నిస్తా'నంటూ నీ అభిప్రాయం చెప్పమంటూ మాధురివైపు తిరిగింది. మాధురికంఠం మృదు మధురంగా సాగిపోతుంది_మనోరమ! ఇది నా ఒక్కదానికే కాదు. మన మిత్రులందరికే కాకుండా, మనమిత్రులకే కాదు, స్త్రీజాతి కందరకు, స్త్రీకి విద్య చాల అవసరం. నువ్వు వెంటనే తప్పక బి. ఎ.లో చేరు. ఈ విజ్ఞానంవల్ల మనకి చాలలాభాలున్నాయి: స్త్రీ అవసరమైతే తన కాళ్ళమీద తను నిలబడగలిగే శక్తి వుండాలి. స్త్రీ విద్య నార్జించుటవలన విజ్ఞాన సముపార్జనేకాక తన గృహమును ఎట్లు స్వర్గసీమగా మార్చుకోవాలో కూడా ఆమెకు తెలుసు. (అంటే చదువుకోని వారు మార్చుకోరని కాదు) అదీగాక తన పిల్లలకు తనే స్వయంగా విద్యా బోధచేయవచ్చును. అప్పుడే ఆఫీసునుంచి వచ్చిన భర్త విసుగుగా ఉన్నప్పుడు పిల్లలు వెళ్ళితే వారికి తెలియని విషయాలు అడిగి తెల్సుకోవాలనే ఉత్సాహంలో వెంటనే అడిగితే ఆ తండ్రి విసుగుగ వారిమీద కోపంవచ్చి కొట్టినా ఆశ్చర్యపడ నవసరం

లేదు. అపుడా స్త్రీ, పిల్లలతో పాటు వారికివిద్య నేర్ప లేకపోయామనే సమస్యతో చింతించవలసిన పనిలేదు అదే విద్య నార్జించిన స్త్రీ తనకున్న విజ్ఞానంలోనే వారికి తెలియజెప్పి, పిల్లలకు ట్యూషన్ టీచర్ లు పెట్టె అవసరంలేక తానే తల్లి, గురువై బోధించి ఆర్థికబాధలను కూడా దూరంగావుంచటానికి ప్రయత్నిస్తుంది. 'ఏం? పూర్వకాలపు స్త్రీలు ఏం చదివారు' అని ప్రశ్నించవచ్చు. బి.ఎ. చదివినా ఎం.ఎ. చదివినా స్త్రీ స్త్రీనే గానీ పురుషుడుగాడుకదా? అదీకాక ఇంత సొమ్ము ఖర్చుపెట్టి ఎన్ని చదువులు చదివినా ఆ స్త్రీ వివాహం చేసుకొని మాతృత్వం వహించవలసినదేగదా! వంటింటి కుందేలేగదా! అని నిరాశపరచే వ్యక్తులు లేకపోలేదు. విద్య నార్జించిన స్త్రీ వుంటే బ్యాంకులో ధనం దాచుకున్నంత ధైర్యం. అవసరమైతే అ విద్యను ఉద్యోగ రూపంలోనికి మార్చి ఆర్థిక బాధ నెదుర్కొ గలదు. ప్రస్తుతానికి మాలిని విషయం తీసుకోండి. కనిసం తాను స్కూల్ ఫైనల్ పరీక్ష అయినా పూర్తి చేయలేదుగదా! ఆమెకు ఏమాత్రం విజ్ఞానం వున్నదానికాదు గదా ఈ రోజుల్లో చూచేది కనీస విద్యార్హత ఎస్.ఎస్.ఎల్.సి. అది పూర్తి అయితేగాని దేనిలో ప్రవేశించటానికి ఆమెకు కాదుకదా! ఇక నాకు ఒక అభిప్రాయం కలిగినది. మనమందరము బి.ఎ., బి.ఇడి. లమై స్కూలు స్థాపించి శతవిధాల పిల్లలలో విద్యాకర్షణ కల్గించి వారి నభివృద్ధిలోనికి తీసుకువచ్చి ఉన్నతమైన ఆశయములు కల్పించి వారిని భావీభారత పౌరులుగా తీర్చి దిద్దుదామని వుంది' అంటు మాధురి కాసేపాగి మీ అభిప్రాయమేమిటంటు అందరివంకా సాభిప్రాయంగా చూచింది. అందరు ఏకగ్రీవంగా అంగీకారం తెలియపరుస్తుండగా మహేష వచ్చి నేను కూడా స్కూలుకు సహాయపడతానని ఆనందంగా అందరితో చెప్పాడు. అందరం అక్కడ కూర్చుని తమ తమ అభిప్రాయాలు తలపోసుకుని పెద్దలు అనుభవజ్ఞులైన చంద్రశేఖర్రావుగారి ఆధ్వర్యంలో స్కూలు నిర్వహణ బాధ్యత భుజస్కందములపై వేసుకొన్నారు.

♦ ♦ ♦

నాలుగు సంవత్సరాల అనంతరం చంద్రశేఖరరావు

Grams : "SHIVAJITEX" Phone : 23616



గారి అధ్వర్యమున స్కూలు స్థాపించారు. మిత్ర మండలి మాధురి ఎం.ఎ. అయి కొన్నాళ్ళపాటు ఒక గరల్స్ హైస్కూలులో అసిస్టెంటుగా పని చేసి ఇప్పుడు హెడ్ మిస్ట్రిస్ హోదాలో వున్నది. విద్యార్థులెంతోమంది చేరారు. కారణం చంద్రశేఖరరావుగారు విద్యార్థి లోకంలో మంచి పేరుగాంచిన ఉపాధ్యాయులు. వారి నిర్వాహణలో నిర్వహింపబడుతున్న పాఠశాల గనుక.

ఏడాది తిరిగేసరికి పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య రెట్టింపుకు పెరిగింది. ఉపాద్యాయులకు మంచి పేరు వచ్చింది. స్నేహితులందరు పట్టుబట్టి తమ కోరికను నెరవేర్చుకొన్నారు.

టక్...టక్...టక్...గొల్లెం శబ్దంతో పాటు సుధా...సుధా...పిలుస్తోంది సువర్ణా. సుధా వెళ్ళి తలుపు తోసింది. 'ఏమిటి వ్రాస్తున్నట్లున్నావు?' అంది టేబిల్ మీద కాగితాలు చూసి. ఏమీ తోచలేదు, నువ్వు లేవు అందుకని ఏదో రాస్తూకూర్చున్నాను' అన్నది సుధ.

'ఏదీ చ[redacted]ను, ఇట్లా ఇవ్వంటు' కుర్చీలో కూర్చుంది.

'ఊరికే చదవటమేకాదు, పేరుకూడా చెప్పాలి' అంటూ కాగితాలు ఇచ్చింది. సుధామాధురి ఎం.ఏ. 'ఊ అలాగే' అని అంతా చదివి బాగానే ఉన్నది. 'తీరని కోరిక' ను గురించి వ్రాశావు కనుక 'కోరిక తీరింది' అని పేరు పెట్టు అంది సువర్ణ:


## క థా ం జ లి

[స్థాపితము 1938]

సంవత్సర చందా ... రూ 5-00

(ప్రత్యేక సంచికలతో సహా)

అన్ని హిగ్గిన్ బాతమ్స్, స్వదేశమిత్రన్ బుక్ స్టాల్స్‌లోనూ దొరకును.




'శ్రీ బాలసుబ్రహ్మణ్యం'

## — పంపులు - మోటార్లు —

శ్రేష్ఠమైన లోహాలతో, పనితనంలో అనుభవంగల నిపుణులచే తయారుచేస్తున్నాము.

విశేషాంశాలు ;

* స్వల్ప విద్యుచ్ఛక్తితో అధికంగా మంచి నీళ్ళు.
* ఎక్కువకాలం మన్నికకు నమ్మకమైనవి.
* నిశ్శబ్దంగా పరుగు.
* శ్రేష్ఠమైన తయారి
* ఖర్చులో తక్కువ.



తయారుచేయువారు :—

## బాలసుబ్రహ్మణ్య ఫౌండరీ

పటేల్ రోడ్ (Phone No. 24313) కోయంబత్తూరు.

ఆంధ్రప్రదేశ్ ఏజంట్లు :—

అసోసియేటెడ్ ట్రేడర్స్ (దక్కన్) నెం :- 8570/2 రాష్ట్రపతి రోడ్

సికింద్రాబాద్ (ఎ. పి.)